మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :220 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 08-01-2025 పేజీలు :4 వెల : 2రూ

# మగాడివైతే రా..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, జనవరి 07: సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి మగాడైతే.. తన జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో లైవ్ డిబేట్‌కు సిద్ధమవ్వాలని కేటీఆర్ సవాల్ విసిరారు. ఫార్ములా ఈ రేస్ కేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరుగలేదని కేటీఆర్ మరోసారి ఉద్ఘాటించారు. ఏ విచారణను ఎదుర్కోవటానికైనా తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఇది ఆరంభం మాత్రమేనని.. అసలు సినిమా ముందుందని అన్నారు. కాంట్రాక్టర్ మంత్రి పొంగులేటి.. బ్రోకర్ ముఖ్యమంత్రి రేవంత్.. అంటూ పరుష వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు కేటీఆర్. కొత్తగా మంత్రి అయిన పొంగులేటి ఎగిరెగిరి పడుతున్నాడంటూ చురకలంటించారు. మంత్రి పొంగులేటి ఎవరెవరి భూములు గుంజుకుంటున్నాడో అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. సీఎం రేవంత్ బ్రోమర్ కాబట్టే.. ఆయనకు అందరూ అవినీతి పరులుగా కన్పిస్తున్నారంటూ విమర్శించారు. సీఎం రేవంత్ పుట్టుకతో వచ్చిన బుద్ది పోవట్లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. న్యాయవాదుల సమక్షంలో విచారణ జరపాలని హైకోర్టును ఆశ్రయిస్తానని కేటీఆర్ తెలిపారు. రాజ్యాంగపరంగా చట్టపరంగా రక్షణ కల్పించాలని కోరితే తప్పేంటి? అని మాజీ మంత్రి ప్రశ్నించారు. జనవరి 9న ఏసీబీ, 16న ఈడీ విచారణకు సహకరిస్తానని అన్నారు. రేవంత్ ప్రాధాన్యత ఫార్ములా అయితే.. మా ప్రాధాన్యత ఫార్మర్స్ అని వ్యాఖ్యానించారు. రైతుభరోసా డైవర్షన్ కోసమే అక్రమ కేసులు పెట్టారని కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారంటీలు అమలు చేసేవరకు రేవంత్‌ను వదలిపెట్టేదే లేదన్నారు. మంత్రులు న్యాయమూర్తులు అయిపోయి తీర్పులు చెప్తున్నారని విమర్శించారు. ఈ కార్ రేసులో అరపైసా కూడా అవినీతి జరగలేదని మరోసారి ఉద్ఘాటించారు కేటీఆర్. ప్రపంచంలో హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దానని అన్నారు. తనపై పెట్టిన కేసు అక్రమమని.. రాజకీయ కక్ష సాధింపు కేసు

2లో

# తెలంగాణ సర్కార్ సంచలన నిర్ణయం..




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, జనవరి 07: హైడ్రా విషయంలో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. మంగళవారం నాడు కీలక నిర్ణయం తీసుకుంది. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసింది. ఈ మేరకు తెలంగాన హెూం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ఎవరైనా ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే వారిపై హైడ్రా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. దాని ఆధారంగా హైడ్రా పోలీసులు కేసు నమోదు చేయనున్నారు. ఈ మేరకు ఉత్తర్వుల్లో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. బుద్ధభవన్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు హెూంశాఖ ఉత్తర్వుల్లో ప్రకటించారు. స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా ఏసీపీ స్థాయి అధికారి ఉండనున్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్‌కి కావాల్సిన పోలీస్ సిబ్బందిని కేటాయించాలంటూ రాష్ట్ర డీజీపీకి హెూంశాఖ ఆదేశాలు జారీ చేసింది. బతుకమ్మకుంటపై హైడ్రాకు అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. బతుకమ్మ కుంట స్థలం తమదంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. ఇవాళ హైకోర్టు ఇచ్చిన ఫైనల్ జడ్జిమెంట్‌లో బతుకమ్మ కుంటను.. కుంటగానే గుర్తించింది. బతుకమ్మ కుంట చెరువు పునరుద్ధరణలో హైడ్రా చర్యలు సక్రమమేనంటూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పుతో హైడ్రాకు మరింత జోష్ వచ్చింది. త్వరలో చెరువు పునరుద్ధరణకు హైడ్రా చర్యయలు చేపట్టనుంది. 1962 లెక్కల ప్రకారం మొత్తం 14 ఎకరాల 6 గుంటల విస్తీర్ణంలో బతుకమ్మ కుంట ఉంది. తాజా సర్వే ప్రకారం అక్కడ 5 ఎకరాల 15 గుంటల భూమి మాత్రమే మిగిలి ఉంది. ప్రభుత్వం తరఫున సంబంధిత పత్రాలను కోర్టుకు సమర్పించి.. అనుకూలమైన తీర్పు రావడంలో హైడ్రా కృషి చేసింది. ఈ నేపథ్యంలో హైడ్రా లీగల్ బృందంతో పాటు, రెవెన్యూ ఉద్యోగులను కమిషనర్ రంగనాథ్ సన్మానించారు.

# అరెస్ట్ చేస్తే చేసుకోండి.. భయపడేది లేదు



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, జనవరి 7: ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. దీనిపై మాజీమంత్రి హరీష్‌రావు స్పందిస్తూ.. హైకోర్టు ఆర్డర్ కాపీ వచ్చాక సుప్రీం కోర్టుకు వెళ్ళే అంశంపై నిర్ణయిస్తామన్నారు. తదితర ఏం చేయాలనే దానిపై చర్చలు జరుపుతున్నామని అన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే కేటీఆర్‌పై కేసు అని వ్యాఖ్యలు చేశారు. విచారణకు మాత్రమే హైకోర్టు అనుమతించిందని.. కేటీఆర్ తప్పు చేసినట్లు చెప్పలేదన్నారు. కానీ కొంతమంది కోర్టు ఉత్తర్వులను వక్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏసీబీ, ఈడీ విచారణకు కేటీఆర్ సహకరిస్తారని తెలిపారు. ఈనెల 9న ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరవుతారని వెల్లడించారు. అక్రమ కేసులతో ప్రజల దృష్టిని మరలచటానికి రేవంత్ ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమ కేసులను ఎదుర్కోవటానికి తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. "అరెస్ట్ చేస్తే చేసుకోండి.. భయపడేది లేదు" అని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తోందన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు రేవంత్‌ను వదలమన్నారు.

# చర్చకు సిద్ధం..



**నమస్తే హైదరాబాద్ :** ఫార్ములా–ఇ రేస్ కేసు మలుపుల మీద మలుపులు తిరుగుతూ పవర్‌ఫుల్ యాక్షన్ మూవీని తలపిస్తోంది. మాజీ మంత్రి కేటీఆర్‌పై ఫార్ములా–ఈ రేస్ కేసు రచ్చ రేపుతోంది. ఫార్ములా–ఈ రేస్ కేసులో ఇవాళ మరో బిగ్‌డే. ఉదయం నుంచి వరసబెట్టి కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. తనపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది తెలంగాణ హైకోర్టు. అరెస్టును నిలుపుదల చేయాలన్న కేటీఆర్ అప్పీల్ కూడా తిరస్కరణకు గురైంది. ఈ క్రమంలో కేటీఆర్‌కు మరోసారి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు రావాలని ఈడీ అధికారులు నోటీసుల్లో తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేటీఆర్ సుప్రీం కోర్టులో కేసు కొట్టివేతపై పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో కేటీఆర్ మంగళవారం రాత్రి మీడియాతో మాట్లాడారు. నాపై అక్రమ కేసు పెట్టారని, ఇది రాజకీయ ప్రేరేపిత లొట్టపీసు కేసు అని

2లో

# కేటీఆర్‌పై వ్యంగ్య బాణాలు సంధించిన పొంగులేటి



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, జనవరి 07: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని.. కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకో లేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయకపోతే కోర్టుకు ఎందుకు వెళ్లారు? అని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు.

# మార్చి నెలాఖరు నాటికి టీజీపీఎస్సీ గ్రూప్ 1 నియామకాలు పూర్తి: సీఎం రేవంత్‌రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, జనవరి 7: తెలంగాణ టీజీపీఎస్సీ గ్రూప్ 1 ఫలితాలు మార్చి 31లోగా విడుదలవనున్నాయి. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల జరిగిన ఓ సమావేశంలో ప్రకటించారు. మొత్తం 563 గ్రూప్ 1 ఉద్యోగాలను మార్చి నెలాఖరు నాటికి భర్తీ చేయబోతున్నట్లు సీఎం రేవంత్ వెల్లడించారు. ఇప్పటికే ఈ పోస్టులకు సంబంధించిన ప్రిలిమ్స్, మెయిన్స్ పూర్తవగా త్వరలో ఫలితాలు వెల్లడించి నియామకాలు పూర్తి చేయనున్నట్లు వివరించారు. రాజీవ్‌గాంధీ అభయహస్తం పథకం కింద సివిల్స్ మెయిన్స్ రాతపరీక్షలో ప్రతిభ చూపి ఇంటర్వ్యూకు ఎంపికైన 20 మంది అభ్యర్థులకు జనవరి 5న ప్రజాభవన్‌లో రూ.లక్ష చొప్పున చెక్కులను అందజేశారు. సింగరేణి సంస్థ నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ%ొ%గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను ఏదో రకంగా అడ్డుకుని కాలయాపన చేయాలని కొందరు కుట్ర చేశారన్నారు. కానీ మా ప్రభుత్వం యువత ఉపాధి అవకాశాల కోసమే ఆలోచిస్తుందని, ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రూప్–1 పరీక్షల ప్రకటనను 2011లో వచ్చింది. మళ్లీ 14

2లో

# మగాడివైతే రా..

అని ఆరోపించారాయన.

ఆ రెండు పార్టీలు ఒక్కటే..

బీజేపీ, కాంగ్రెస్ వేర్వేరు కాదని.. కాంగ్రెస్‌కు రక్షణ కవచంగా బీజేపీ పనిచేస్తుందని కేటీఆర్ విమర్శించారు. తనపై నమోదైన కేసుపై కాంగ్రెస్ కంటే బీజేపీ వాళ్లకే తొందర ఎక్కువ కనిపిస్తోందన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్స్ కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, వైసీపీకి కూడా ఇచ్చారని కేటీఆర్ చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి క్విడ్ ప్రోకో అర్థం కూడా తెల్వదని విమర్శించారు. కొండగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రాఘవా ఇంజనీరింగ్, మెగా ఇంజనీరింగ్ పంచుకున్నారని కేటీఆర్ చెప్పారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని రేవంత్ సునకానందం పొందుతున్నారని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన హక్కును ఉపయోగించుకుంటే తప్పేంటి? అని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని గౌరవించి ఏసీబీ విచారణకు వెళితే.. విచారణ చేయలేదన్నారు. హైకోర్టు క్వాష్‌ను మాత్రమే కొట్టేసిందని.. తాను తప్పు చేసినట్లు చెప్పలేదన్నారు. కాంగ్రెస్ నేతలు సన్నాసులు.. దొంగలు.. అంటూ ఘాటైన వ్యాఖ్యలతో కేటీఆర్ విరుచుకుపడ్డారు. కేసులను న్యాయస్థానాల్లోనే ఎదుర్కొంటానని స్పష్టం చేశారాయన. ఫార్ములా ఈ రేసుపై అసెంబ్లీలో చర్చ పెట్టమంటే సీఎం రేవంత్ పారిపోయాడన్నారు. అంతిమంగా న్యాయమే గెలుస్తుందని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# చర్చకు సిద్ధం..

వ్యాఖ్యానించారు. ఈ కేసులో అసలు పసలేదని హైకోర్టు క్వాష్ పిటిషన్ మాత్రమేకొట్టేసింది.. అవినీతిపరులకు అంతా అవినీతే కనిపిస్తుందని ఆరపించారు. అధికారం అడ్డుపెట్టుకుని అక్రమకేసు పెట్టారని, న్యాయవాదుల సమక్షంలో విచారణ జరగాలని అన్నారు. బురద చల్లితే ఊరుకునే ప్రసక్తే లేదని, ఫార్ములా-ఈ రేస్‌లో రూపాయి అవినీతి కూడా జరగలేదని స్పష్టం చేశారు. నేనెలాంటి తప్పూ చేయలేదని, నాకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందన్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తానని, జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో చర్చకు సిద్ధమని, ఏసీబీ, ఈడీ విచారణకు కూడా హాజరవుతా కేటీఆర్ అన్నారు.

# మార్చి నెలాఖరు నాటికి టీజీపీఎస్సీ గ్రూప్ 1 నియామకాలు పూర్తి: సీఎం రేవంత్‌రెడ్డి

ఏళ్ల తరవాత 2025లో ఈ నియామకాలు చేపట్టబోతున్నామన్నారు. అప్పట్లో గ్రూప్ 1కి సన్నద్ధమైన 21, 22 ఏళ్ల నిరుద్యోగులకు ఇప్పుడు 35 సంవత్సరాలకు చేరుకుంటారని అన్నారు. 14 ఏళ్ల పాటు వారిని త్రిశంకుస్వర్గంలో ఉంచడం కన్నా నరకం ఏమైనా ఉంటుందాని ప్రశ్నించారు. సివిల్స్ పరీక్షలకు శిక్షణ పొందే వారికి ఢిల్లీలో అవసరమైన సహకారం అందించాలని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌కు ఆదేశాలిస్తామన్నారు. అత్యధికంగా ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లు తెలంగాణ నుంచే ఎంపికవుతున్నారని, అందుకు అనుగుణంగా తెలంగాణ పిల్లలు రాణించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. జాబ్ క్యాలెండర్‌లో ఇచ్చిన తేదీల ప్రకారం నియామకాలు చేపట్టడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. వెనుకబడిన రాష్ట్రమైన బిహార్ నుంచి ఎక్కువమంది సివిల్స్ విజేతలుగా నిలుస్తున్నారని, అలాగే తెలంగాణ నుంచి కూడా ఎంపికవ్వాలని రూ.లక్ష చొప్పున సాయం చేస్తున్నట్లు తెలిపారు. పుస్తకాలు కొనడానికి డబ్బులు లేకపోయినా కూలీగా పనిచేస్తూ ఐఆర్ఎస్‌కు ఎంపికైన బలరాం.. ప్రస్తుతం సింగరేణి సీఎండీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. సివిల్స్‌లో టాప్ ర్యాంకులు సాధించి తెలంగాణకు సేవలు అందిస్తే మంచిది. ఇతర రాష్ట్రాలకు ఎంపికైనా తెలంగాణకు సహకారం అందించాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలో 55,143 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామని, పదేళ్లుగా పేరుకుపోయిన నిర్లక్ష్యాన్ని వదిలించి ప్రతిశాఖలో ఉద్యోగాలను భర్తీ చేస్తున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. సివిల్స్ ఇంటర్వ్యూకు వెళ్లే ప్రతిఒక్కరూ ఎంపికవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి చెప్పారు.

# గిరిజనులపై వరుస దాడులు.. దుర్భాషలు తగదు..

- **సీఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డి వెంటనే స్పందించాలి..**
- **గిరిజనులపై దుర్భాశలాడిన వారిని కఠినంగా శిక్షించాలి..**
- **సేవలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ డిమాండ్..**



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 07:** మొన్న లగచర్ల.. నిన్న సింగారం తండా.. ఇలా గిరిజనులపై వరుసగా పలుచోట్ల దాడులకు పాల్పడుతూ దుర్భాషలడుతూ చిన్నచూపు చూస్తున్నారని.. గిరిజనులపై దుర్భాశలాడింది ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని.. గిరిజనుల మీద దాడి చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలని సేవలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ నాయక్ డిమాండ్ చేశారు. తుంగతుర్తి మండల పరిధిలోని సింగారం తండాలో జరిగిన ఘటనలో గిరిజనుల పట్ల అసభ్యంగా ప్రవర్తించి దుర్భాశలాడిన వారిని కఠినంగా శిక్షించాలంటూ మంగళవారం తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీనునాయక్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుంచి గిరిజనులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో, జిల్లాలో గిరిజనులపై వరుసగా జరుగుతున్న ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లు వెంటనే స్పందించి.. ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలగే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని.. గిరిజనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యహరిస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కో కన్వీనర్ ధరావత్ రాజేష్ నాయక్, సేవాలాల్ సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ధరావత్ రవీందర్ నాయక్, తుంగతుర్తి నియోజక వర్గ అధ్యక్షుడు పూర్ణ నాయక్, తుంగతుర్తి మండల అధ్యక్షుడు నాగు నాయక్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, యాకు నాయక్ జిల్లా నాయకులు తరుణ్ నాయక్, గిరిజన మహిళలు, గిరిజన రైతులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి

## చెక్కులు లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** కుటుంబానికి ఆడపడుచు భారం కాకూడదనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలతో ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. దేవరుప్పుల మండలం ఎంపీడీవో కార్యాలయంలో ముఖ్యఅతిథిగా హాజరైన పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలు చేస్తున్నారని కొనియాడారు. ఆడపడుచులకు అండగా నిలవాలని ఏకైక లక్ష్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో, అధికారులు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, ఎస్సీ ఎస్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు

# గట్టు మైసమ్మ జాతర నిర్వహణ కమిటీ చైర్మన్ గా ఎర్రోళ్ల సత్యనారాయణ



**ఘట్కేసర్ డిసెంబర్ 5 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని గట్టు మైసమ్మ జాతరకి నిర్వహణ కమిటీ నియామకమైనది. ఘట్కేసర్ గట్టు మైసమ్మ జాతర కమిటీ చైర్మన్ గా ఎర్రోళ్ల సత్యనారాయణ ను ఎన్నుకోవడం జరిగింది. సత్యనారాయణ ను ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. సత్యనారాయణ మాట్లాడుతూ ఘట్కేసర్ మైసమ్మ జాతర నిర్వహణ కమిటీ చైర్మన్ గా నియమించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, మైసమ్మ జాతర అంగరంగ వైభవంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్యార బాలయ్య, ఎర్రోళ్ల మైసయ్య, మేకల బిక్షపతి, పొట్లచెరువు నారాయణ, మేకల సునీల్, ఎజ్జల నందు, ఎజ్జల రఘు, గొల్లపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ):** దేవరుప్పుల మండల నాయిబ్రాహ్మణ సేవా సంఘం మండల నూతన అధ్యక్షుడుగా ముత్యాల సత్తయ్య ,ప్రధాన కార్యదర్శిగా మర్రిపెల్లి సైదులను ఎన్నుకున్నట్టు అ సంఘం జిల్లా అధ్యక్షుడు అరిగెల శ్రీరాములు తెలిపారు మంగళవారం మండల కేంద్రంలోని అక్షర గార్డెన్స్ లో మండల నాయి బ్రాహ్మణ సంఘం సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన శ్రీరాములు మాట్లాడుతూ చేతి వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం దోహదపడాలని ఆర్థికంగా వెనుకబడిన నాయిబ్రాహ్మణకు ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని కోరారు. నూతనంగా ఎన్నికైనా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ పదవిలను అప్పగించినందుకు మండల అన్ని గ్రామాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్వేలి రఘుపతి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోత్తపెల్లి వెంకటెష్, మండలంలోని అన్ని గ్రామాల నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో పర్యటించిన మేయర్ విజయలక్ష్మి... .



**నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ )**

శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని చందానగర్ సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి పర్యటించారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ, జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలను పరిశీలించారు. సమస్యత్మకంగా ఉన్న ప్రాంతాలను పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మియాపూర్ డివిజన్ లో ఏంజెఎం పార్క్, మయూరి నగర్, మక్త పెద్ద కుడి చెరువు అలాగే పటేల్ చెరువు అవుట్ లెట్, చందానగర్ భవనీపురం నాలాను పరిశీలించారు. అనంతరం శేరిలింగంపల్లి కూరగాయల మార్కెట్ ఆర్ యు బి లింగంపల్లి రైల్వే స్టేషన్ ఆఖరిగా గోపీ చెరువును పరిశీలించారు. రూ. 4కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న అండర్ బ్రిడ్జి కల్వర్ట్ పనులను పరిశీలించి యుద్ధ ప్రాతిపదిగిన పనిని పూర్తి చేయాలని ఆదేశించారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్, లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్యకు యుద్ధప్రాతిపథకన శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు, ప్రధానంగా విలువైన చెరువు స్థలాల సంరక్షణ, చెరువు కట్టల పటిష్టం, డ్రైనేజీ నీరు చేరకుండా డైవర్షన్ ఛానెళ్ల నిర్మాణం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం సహా పలు ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు అదేవిధంగా వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాల పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రోగాల బారిన పడకూడదని సూచించారు. అనంతరం గచ్చిబౌలి వైపు వెళ్లే వాహనదారులు గుల్మోహర్ పార్క్ సిగ్నల్ వద్ద ఎదురుకుంటున్న ట్రాఫిక్ సమస్యను పరిశీలించి రోడ్డు వైడ్నింగ్ చేసి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలన్నారు అనంతరం జోనల్ కార్యాలయం ఎదురుగ నూతనంగా చేపట్టిన ప్రధాన రహదారి రోడ్డు వైడ్నింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జంట సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లను ముకుంద రెడ్డి, మోహన్ రెడ్డి ఈ ఎన్ సీ భాస్కర్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు ఎస్ సీ శంకర్, ఈఈ దుర్గా ప్రసాద్, ఈఈ రాజు డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కండ్లకు గంతలు కట్టుకొని బిఆర్ఎస్ నాయకుల నిరసన



**రైతు భరోసా ఎకరానికి 15000 ఇవ్వాలి**
**తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు**

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 07:** తుంగతుర్తి మండల పరిధిలోని రామన్నగూడెం తండాలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నాయకులు రైతులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేశారు. అనంతరం తాటికొండ సీతయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి మాటలు మారుస్తూ, అబద్దాలు చెప్తు కాలయాపన చేసి రైతులకి ఇవ్వవలసిన రైతు భరోసా చెప్పిన విధంగా 15,000 కాకుండా తక్కువ చేసి 12,000 ఇస్తామనడం దుర్మార్గం అని, ఇది ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులంగాన్ని మోసం చెయ్యటమే అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికి 15 వేలు రైతు భరోసా అందించాలని బీ ఆర్ ఎస్ పార్టీ తరపున రైతుల పక్షాన హెచ్చరించారు లేదంటే ఈ కాంగ్రెస్ పార్టీ మరియు సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న మోసాన్ని రైతులు ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గాజుల యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య ధర్మ, మాజీ సర్పంచ్ గుగులోతు రాములు, మాజీ ఎంపీటీసీ ఆంబోతు నరేష్, ఆంబోతు రవి గుగులోతు భాను, భూక్య వీరమ్మ, గుగులోతు మాగ్ని గుగులోతు గుజిరి నాయకులు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# నాయి బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నిక



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం కామరెడ్డి గూడెం గ్రామానికి చెందిన మరిపెల్లి సైదులుని మంగళవారం నూతనంగా మండలనాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు అరిగెల శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా మర్రిపెల్లి సైదులు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సేవా సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి - సిఐ రఘువీర్ రెడ్డి




**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 7)** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి అని నియమ నిబంధనలు అతిక్రమించి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇ. రఘువీర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ,డీఎస్పీ ఆదేశాల మేరకు సూర్యాపేట - జనగాం జాతీయ రహదారి 365 బి పై నాగారం మండల కేంద్రంలో నాగారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఎవరూ కూడా నిబంధనలు అతిక్రమించి అతివేగంగా ప్రమాదకరమైన డ్రైవింగ్ చేస్తూ మద్యం సేవించి రాంగ్ రూట్లో వెళ్లిప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. భద్రత నియమాలు పాటించకుండా రోడ్డు ప్రమాదాలకు గురి అయితే తమ కుటుంబాలు పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవాలని ఆలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు హెల్మెంట్ ధరించడం ముఖ్యమని సూచించారు. రోడ్డు నియమ నిబంధనలు పాటించకుండా ఎవరైనా ఉన్నట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమీందారు వల్కి వెంకన్న , సిబ్బంది వీరన్న సైదులు, రాము నరసింహారావు , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నమస్తే హైదరాబాద్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన పల్ల సుందర్ రాంరెడ్డి



**జనగాం జిల్లా (నమస్తే హైదరాబాద్)** నిజాయితీ నిబద్ధతే పునాదులుగా పయనిస్తుందని జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి నూతన2025ను సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ, నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రిక ప్రజల దృష్టితోనే వార్త విశ్లేషణలు వ్యాఖ్యానాలు ప్రజాస్వామ్యం లౌకిక విలువలకు కట్టుబడే వార్త కథనాలు రాస్తుందని వారు అన్నారు. ఆర్థికంగా అట్టడుగునున్న ప్రజల గొంతుకగా నిలుస్తున్న వెలుగు దీపిక నమస్తే హైదరాబాద్ అని వారు ప్రశంసించారు. వార్తలు ప్రచారం చేసే ఘనత నమస్తే హైదరాబాద్ కే దక్కుతుందని పల్ల సుందర్ రాంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో. బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ అర్జున్ పాల్గొన్నారు,

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జనవరి 7(నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో బుధవారం (08.01.25) రోజున విద్యుత్ అంతరాయం ఉందని ఏ ఈ యశ్వంత్ కుమార్ తెలిపారు. ఉదయం 10:00నుండి మధ్యాహ్నం 13.00 గంటల వరకు ,విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, కొండాపూర్ విలేజ్, సింగరేణి కాలనీ, ఔషపూర్ విలేజ్, హెచ్పిసిఎల్ సర్వీస్ రోడ్, పటేల్ నగర్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# సాయి ప్రశాంతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)**దేవరుప్పుల మండలగ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను వెలికి తీసేందుకు సామాజిక పునర్నిర్మాణం కోసం క్రీడలను ఒక మార్గంగా ఉపయోగించాలనేదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని, తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం సీఎం కప్పు క్రీడలు-2024 లో మన మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో వివిధ క్రీడలలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. వాటిలో వాలీబాల్ అండర్ 18 బాలుర కేటగిరిలో బాబ్బురి. మహేష్,అండర్ 17 కబడ్డీ లో దుర్గాప్రసాద్, బాలికల ఓపెన్ కేటగిరీలో వర్రె. సౌమ్య, అండర్ 14 చెస్ విభాగంలో తోటకూరి కళ్యాణ్ రాష్ట్రస్థాయిలో మొదటి స్థానాన్నికైవసం చేసుకున్నందుకు గాను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాఠశాల ఆవరణంలో మొదటి స్థానం కైవసం చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు చిరు సన్మానం చేయడం ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి. కృష్ణ , ప్రిన్సిపల్ తోటకూరి. స్వప్న, వ్యాయామ ఉపాధ్యాయుడు పి. రవికుమార్ మరియు దేవరప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నమస్తే హైదరాబాద్ క్యాలెండర్ ఆవిష్కరించిన కార్పొరేటర్ డాక్టర్ కె సుభాష్ నాయక్ ..



**మేడిపల్లి జనవరి 07 (నమస్తే హైదరాబాద్):** నమస్తే హైదరాబాద్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను పిర్జాదిగూడ కార్పొరేషన్ రెండవ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సుభాష్ నాయక్ కార్యాలయంలో మంగళవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు రావాలని కోరారు నిజాలు నిర్భయంగా రాయడంలో నమస్తే హైదరాబాద్ దినపత్రిక ముందుంటుందని, ప్రజా సమస్యలను చూపించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో, నమస్తే హైదరాబాద్ ఎడిటర్ గొడిశాల సోమయ్య గౌడ్ , మరియు తదితరులు పాల్గొన్నారు.

# నమస్తే హైదరాబాద్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన జనగామ జిల్లా కలెక్టర్



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )** నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం జనగామ జిల్లా కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చేతుల మీదుగా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పత్రికలు ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉండాలని కోరారు నిత్యం ప్రజా సమస్యలను వెలికితీస్తూ ఆ సమస్యల పరిష్కారానికి పత్రికలు పనిచేయాలని తెలిపారు. పత్రికలు నిష్పక్షపాత వైఖరితో ముందుకు కొనసాగాలని అన్నారు. నమస్తే హైదరాబాద్ దినపత్రిక దిన దిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పత్రికా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నమస్తే హైదరాబాద్ దినపత్రిక రిపోర్టర్ రామగిరి సోమేష్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

